

కొల్లిమల్ల అప్పారావు

"పోస్ట్" అని కేకేసి కవర్‌ని కటకటాల లోంచి విసిరి వెళ్ళిపోయాడు ఆ వీధి పోస్ట్‌మెన్.

వసారాలో బట్టలు ఉతుకుతున్న భార్గవి చేతులు కడుక్కొని బయటికి వచ్చి చూసేసరికి, పోస్ట్‌మెన్ ఆ వీధి మలుపు తిరిగాడు సైకిల్ ఎక్కి.

సిరామిక్ ఫ్లోర్ మీద తెల్లని కవరు వుంది. దానిని చేతులోకి తీసుకొని చూసింది. కవర్ వెనక వైపు డెబ్బై పైసల స్టాంప్స్ అతికించి వున్నాయి. కవర్ ముందు భాగంలో నీట్‌గా టైప్ చేయబడి వుంది రవివర్మ ఎడ్రస్. కవర్ మీద ఫ్రం ఎడ్రస్ లేదు.

ఒకరికొచ్చిన లెటర్స్ మరొకరు చదవ కూడదన్న నైతిక నిబంధన భార్గవికి తెలీదు.

సీల్ చేసిన కవర్‌ని చించింది.

లోపల ఒకే ఒక కాగితం వుంది. తెల్లని కాగితం మీద ఎర్ర సిరాతో రాసిన అక్షరాలు అసహ్యంగా ఉన్నాయి.

"మిస్టర్ రవివర్మా! ఒక నెల నీ దగ్గర, మరో నెల మీ తమ్ముడు చంద్రకాంత్ వద్ద విశ్రాంతి పొందుతున్న మీ నాన్న ప్రస్తుతం మా దగ్గర విశ్రాంతి పొందుతున్నాడు. ఆశ్చర్య పోతున్నావు కదూ? నిన్న సాయంత్రం మీ నాన్న పరంధామయ్యని మేము కిడ్నాప్ చేశాం. నువ్వే ఇస్తావో, మీ తమ్ముడే ఇస్తాడో? లేక మీ రిద్దరు కలిసే ఇస్తారో మాకు తెలియదు. మాకు మాత్రం రు. 10,000, అక్షరాలా పదివేల రూపాయలు రేపుసాయంత్రం ఆరుగంటలకల్లా ఊరవతల నది దగ్గరకు పట్టుకొచ్చి ఇవ్వాలి. ఈ సంగతి పోలీసులకు గాని, ఇతరులకు గాని తెలియ చేసినా, చెప్పిన సమయానికి డబ్బు అంద చేయక పోయినా మీ తండ్రి డెడ్‌బాడీ రికవరీ చేసుకోడానికి సిద్ధంగా వుండండి. కాపీ టు చంద్రకాంత్.

– కిడ్నాపర్స్"

లెటర్ చదవడం పూర్తి చేసిన భార్గవి ఆందోళన చెందలేదు. ఆమె వొళ్ళు కుతకుత లాడింది.

లెటర్‌ని చింపేయాలనుకుంది. భర్త ప్రతిస్పందన ఎలా వుంటుందో కనుక్కోవాలని మడత పెట్టి అలాగే వుంచింది.

భర్త వచ్చేవరకూ ఆలోచనలతోనే గడిపింది క్రైసిస్‌ని ఎలా ఎన్‌కౌంట్ చేయాలని?

ఆమె ఆలోచనంతా మావయ్య కోసం కాదు. డబ్బు కోసమే. వందా? యాభయ్యా? ప...ది...వే...లు!

భర్త లంచ్‌కి ఆఫీసు నుంచి రానే వచ్చాడు.

లంచ్ కంటే ముందు లెటర్ అందించింది. దానిలో సారాంశానికి రవివర్మ ఆకలి చచ్చిపోయింది. తల పట్టుకొని కూర్చున్నాడు.

డబ్బు సమస్య అతనికి లేదు. బ్యాంకులో యాభైవేలు వరకూ బ్యాలన్స్ వుంది. చంద్రకాంత్ ఓ అయిదు వేలు భరిస్తాడు కాబట్టి తను ఓ అయిదు వేలు తండ్రి కోసం నీళ్ళొదులు కోవాలి.

ఆ అయిదు వేలయినా ఎందుకువదులుకోవాలి?

తండ్రి వలన ప్రయోజనం శూన్యం. ఆయన రిటైరయ్యారు. ఆయనకున్న ఆస్థిపాస్తులు అన్నదమ్ములు ఇరువురూ ఎప్పుడో పంచేసుకున్నారు. మృత్యువు పిలుపు కోసం ఎదురు చూస్తూ కాలక్షేపం చేస్తున్నాడు. అతనికి మూడు పూట్ల తిండి పెడుతున్నది కాక లాట్రి టిక్కెట్‌కి రోజుకి రూపాయి ఇవ్వాలి.

"ఏం చేస్తారు?" అడిగింది భార్గవి భర్తని.

"బోధపడటం లేదు. ఇప్పుడు తండ్రిని విడిపించకపోతే లోకం ఏమనుకుంటుంది?"

"లోకాన్ని నమ్మించడానికి సాకులు చాలా వున్నాయి."

"నీకు తోచిన సాకు ఏమైనా చెప్పు."

"ఏముంది? మనకి ఈ లెటర్ అందలేనట్టుగా మనం శ్రీశైలం మల్లిఖార్జుడి దర్శనం కోసమని పోతేసరి. తిరిగి మనం ఎల్లుండి ఉదయం ఈ ఊరు వస్తాం. అప్పటికి అంతా అయిపోతుంది." ముగించింది.

"బెస్ట్ ఐడియా. కాకపోతే తండ్రి మరణం తథ్యం అని తెలిసాక హృదయం కలుక్కు మంది."

అప్పటికప్పుడు గుట్టు చప్పుడు కాకుండా శ్రీశైలం వెళ్ళే బస్సుకు బయలు దేరారు.

* * * * * *

అన్న ఇంటికి వెళ్ళి నిరుత్సాహంగా తిరిగి వచ్చాడు చంద్రకాంత్.

"ఏమన్నారండీ, మీ అన్నయ్య?" ఆసక్తిగా అడిగింది చంద్రకాంత్ భార్య.

"ఇంటికి తాళం వేసి వుంది. ప్రక్క ఇళ్ళ వాళ్ళను అడిగాను వాళ్ళకు తెలియదట

"ఆఫీసులో కనుక్కో లేక పోయారా?"

"ఫోన్ చేసి అడిగాను లంచ్‌కి ఇంటికి వెళ్ళి మరి రాలేదట ఆఫీసుకు."

అతని భార్యకి చప్పున అర్థమై పోయింది తాజా పరిస్థితి.

"చూసారా? మీ అన్నయ్య, వదినలు ఎంత కర్కోటకులో?" నిష్ఠూరంగా అంది

"ఏమైంది?" అర్థంకాక ప్రశ్నించాడు.

"ఉదయం ఉత్తరం అందుకొని మాకీ సంగతి తెలియలేదని నలుగురికీ తెలియాలని ఏదో ఊరు వెళ్ళిపోయారు "

చంద్రకాంత్ నివ్వెరపోయాడు

"అంత కరెక్ట్‌గా ఎలా చెపుతున్నావు?"

"మనుషుల మనస్తత్వాలు ఎనాలిసిస్ చేస్తే తెలుస్తుంది

"అయితే ఇప్పుడు మనం ఏం చేద్దాం? పదివేలూ మనమే భరిద్దామా?

"పోనీలెండి వెధవ పదివేలు ఆయన ద్వారా మనకు డెబ్బై వేల ఇల్లు, లక్ష రూపాయిల పొలం ముట్టింది. ఆయన కోసం పదివేలు ఖర్చు పెట్టినంత మాత్రాన మనకి తరగి పోయినది ఏమీ లేదు అసలు ఆయన మీకు జన్మ నిచ్చినందుకు ఖర్చు పెట్టాలండి పదివేలు " ఆవేశంగా అందామె

"సరే, అలాగే చేద్దాం

"అంతేకాదు ఇకపై మావయ్యగారిని మీ అన్నయ్య ఇంటికి పంపించ వద్దు మనం ఆయన శేష జీవితం ఇక్కడే గడుపుతారు '

"అలాగే"

* * * * * *

సోమవారం ఉదయం

ఆర్ టి సి కాంప్లెక్స్‌లో శ్రీశైలం నుంచి వచ్చిన డీలక్స్ బస్సు ఆగింది

మావయ్య బ్రతికున్నాడో, లేదో తెలియక భార్గవి ఆందోళన చెందుతోంది ఒకవేళ చనిపోతే ఆయన మృతకాయం మీద పడి భోరున పడి ఎలా ఏడవాలో ఊహించుకుంటూంది రవివర్మ అయితే ఫ్యునరల్ పంక్షన్‌లో తండ్రికి తల కొరివి పెట్టడం వరకూ తన పాత్రని గుర్తు చేసుకుంటున్నాడు

పాసింజర్లు ఒక్కొక్కరు బస్సు దిగుతున్నారు

"భార్గవి మన ఊరు వచ్చేశాం

"ఊఁ అంటూ బేగ్ అందుకుంది

ఇద్దరూ కండక్టర్ సీటు వరకు నడిచారు

"కండక్టర్ ఇవ్వవలసిన డబ్బులు టిక్కెట్ వెనక రాశాడుగా పుచ్చుకోండి ' గుర్తు చేసింది భార్గవి

"ఆఁ ఆఁ మాకు మూడు రూపాయిలు వస్తాయండి అంటూ రవివర్మ టిక్కెట్లు కండక్టర్‌కి ఇచ్చాడు

కండక్టర్ టిక్కెట్ మీద రాసిన మూడు అనే అంకెని పెన్‌తో కొట్టి మూడు రూపాయిలు ఇచ్చాడు

బస్సు దిగి కాంప్లెక్స్ లోకి నడిచారు

వాళ్ళ కోసమే ఎదురు చూస్తున్న ఓ ముసలి వ్యక్తి కాకతాళీయంగా వారిని కలిసినట్టు విష్ చేశాడు

అతడు ఆ దార్గావర్మలకు బాగా తెలుసు

అతని పేరు శ్యామ్‌సుందరం పరంధామయ్యకి కొలీగ్ మరియు బెస్ట్ ఫ్రెండ్

తండ్రి ప్రెజెంట్ పరిస్థితి ఏమిటో శ్యామ్‌సుందరంకి తెలుసునని రవివర్మ సిక్స్త్ సెన్స్ చెబుతోంది

"గుడ్‌మార్నింగండి శ్యామ్‌సుందరం గారు మా ఆవిడ నాకు అప్పుడెప్పుడో సుస్తీ చేసినప్పుడు శ్రీశైలం మల్లిఖార్జునుడికి మొక్కుకుందట. ఆ మొక్కు తీర్చుకోవటానికి మొన్న పొద్దుటే వెళ్ళి ఇప్పుడు తిరిగి వస్తున్నాం ' ఎందుకయినా మంచిదని ముందే చెప్పేశాడు వివరాలు

శ్యామ్‌సుందరం నర్మగర్భితంగా నవ్వేడు

"మా నాన్నగారు ఎలా వున్నారు? ఈ నెల మా తమ్ముడి ఇంట్లో కదా వుంటారు

"నిక్షేపంగా వున్నాడు ఏం చచ్చిపోయాడను కున్నారా?

రవివర్మ అవాక్కయి భార్య ముఖంలోకి చూసాడు

"అదేమిటండి అలా అంటారు?

"నాకు అంతా తెలుసు మిస్టర్ అండ్ మిసెస్ రవివర్మ మీ నాన్నని కిడ్నాప్ చేశారని తెలిసి నీ వంతు అయిదు వేలు ఇవ్వవలసి వస్తుందని అప్పటికప్పుడు శ్రీశైలం బయలు దేరావు

"అబద్ధం

"నీ ఇష్టం నువ్వు అయిదు వేలు కోసం ఎంత నష్టపోయావో తెలుసా? యాభై వేలు!

"వ్వాట్ ఆర్ యు టాకింగ్

"మీ నాన్నకి లాటరీలో లక్ష రూపాయిలు వలికాయి ఆ విషయం గుప్తంగా వుంచి ఏం చేయమంటావు అని అడిగాడు నన్ను డబ్బుకు లెక్క చేయకుండా నిన్ను రక్షించే కొడుకు పేర బ్యాంకులో వేయమని సలహా ఇచ్చాను ఆ విధంగా మీ నాన్న ఈ కిడ్నాప్ ప్లాన్ వేశాడు. ఈ పరీక్షలో మీ తమ్ముడు లక్ష రూపాయిలు గెలుచుకున్నాడు "

మిస్టర్ అండ్ మిసెస్ రవివర్మ ముఖంలో కత్తివాటుకి నెత్తురు చుక్క కరువయింది! ●

# తారాపథాన పామెల్లా

మాజీ మిస్ ఇండియాగా ప్రఖ్యాతి గాంచిన పామెల్లా బోర్డెస్ సినిమా రంగాన్ని ఒక ఊపు ఊపాలను కుంటోందట. ఈమె వ్యవహారం యిటీవల అంతర్జాతీయంగా బహుళ ప్రచారం పొందిన విషయం పాఠకులకు విదితమే.

పాత జీవితానికి స్వస్తి చెప్పి కొత్త జీవితం ప్రారంభించాలనుకుంటున్న పామెల్లా లండన్‌లోని 'లీస్ట్రాస్‌బెర్గ్' యాక్టింగ్ స్కూల్లో శిక్షణ పొందుతోంది. "ఆర్థికంగా దెబ్బ తిన్న పామెల్లా గతంలో మోడలింగ్‌కు తీసుకున్న 500 పౌండ్లను యిప్పుడు 5 వేల పౌండ్లకు పెంచిందట. యూరప్‌లో మోడల్‌గా మంచి పేరు సంపాదించిన పామెల్లా సినిమాల్లో ఎంత డిమాండు చేస్తుందో మరి! పామెల్లాపై వస్తున్న సినిమాలను చూస్తున్న ప్రేక్షకులకు స్వయంగా పామెల్లానే నటించే చిత్రాలు మరింత కను'విందు' చేస్తాయనటంలో సందేహం లేదు!

